ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 11.10.2024 సమయం 0705 గంటలు

ముఖ్యాంశాలు

1.గడచిన పదేళ్లలో ఏసియాన్ ప్రాంతంలో వాణిజ్యం రెట్టింపు మేర పెరిగి 130 బిలియన్ డాలర్లకు చేరుకుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. 2030 నాటికి భారత వస్త్ర పరిశ్రమ 350 బిలియన్ డాలర్ల పెరుగుదలను సాధించవచ్చని టెక్స్ టైల్ మంత్రిత్వ శాఖ అంచనా వేసింది.

3.ప్రపంచ వ్యాప్తంగా ఈ రోజు అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

4. కేంద్ర ప్రభుత్వం పలు రాష్ట్రాలకు రాష్ట్రాల వాటా కింద సుమారు లక్షా 78 వేల కోట్ల పన్నుల పంపిణీని విడుదల చేసింది. తెలంగాణకు 3 వేల 745 కోట్ల రూపాయలు విడుదలయ్యాయి.

## EVE-PM LAOS

-గడచిన పదేళ్లలో ఏసియాన్ ప్రాంతంలో వాణిజ్యం రెట్టింపు మేర పెరిగి 130 బిలియన్ డాలర్లకు చేరుకుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. . లావో పీపుల్ డెమోక్రటిక్ రిపబ్లిక్ లోని వియాంటియాన్ లో జరిగిన భారత్ – ఆసియాన్ సదస్సులో ప్రధానమంత్రి మాట్లాడుతూ...ఆసియాన్ దేశాలతో భారత్ సంబంధాలకు యాక్ట్ ఈస్ట్ పాలసీ నూతన శక్తిని, గమనాన్ని, అందించిందని 21

వ శతాబ్దం భారత్, ఆగ్నేయాసియా దేశాలదే అన్నారు. ఏసియాన్ దేశాలు శాంతికాముక దేశాలని, పొరుగు దేశాల జాతీయ సమగ్రతను, సార్వభౌమత్వాన్ని పరస్పరం గౌరవిస్తాయని అన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తతలు నెలకొన్న తరుణంలో భారత్- ఆసియాన్ దేశాల మధ్య స్నేహం, సహకారం, చర్చలు, భాగస్వామ్యం చాలా ముఖ్యమని అన్నారు.. భారత్ నుంచి ఆసియాన్ లోని ఏడు దేశాలకు నేరుగా విమాన సౌకర్యం ఉందని ప్రధానమంత్రి మోదీ తెలిపారు. బ్రూనై కు త్వరలోనే విమాన సర్వీసులను ప్రారంభిస్తామని తెలిపారు. టిమోర్ లెస్టెలో భారత్ రెండు రాయబార కార్యాలయాలు ప్రారంభించినట్టు గుర్తు చేశారు. ఆసియాన్ ప్రాంతంలో భారత్ తో ఫిన్ టెక్ సహకారం ఏర్పాటు చేసుకున్న మొదటి దేశం సింగపూర్ అని తెలిపారు.

--NSD

**INDIA-ASEAN JOINT STATEMENT**

-కాగా విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, వాతావరణంలో మార్పులు తదితర అంశాలపై భారత్, ఆగ్నేయాసియా దేశాల మధ్య డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ DPI విషయంలో సహకార ఆవశ్యకత ప్రాధాన్యాన్ని స్పష్టం చేశాయి. డిజిటల్ సౌకర్యాలను ముందుకు తీసుకువెళ్లేందుకు పరిజ్ఞానం తదితర అంశాలను, డీపీఐను ప్రోత్సహించడానికి అనుసరించాల్సిన ఉత్తమ పద్ధతులు పరస్పరం పంచుకోవాల్సిన ఆవశ్యకతను భారత్ - ఆసియాన్ దేశాలు గుర్తించాయి. ద్వైపాక్షిక ఆర్థిక భాగస్వామ్యానికి ఫిన్ టెక్, నూతన ఆవిష్కరణలు

ప్రధానమైనవని, సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో సైబర్ సెక్యూరిటీలో సహకారం కీలకమైన భాగమని గుర్తించారు.

**--NSD**

## TEXTILE SECTOR GROWTH

-2030 నాటికి భారత వస్త్ర పరిశ్రమ 350 బిలియన్ డాలర్ల పెరుగుదలను సాధించవచ్చని టెక్స్ టైల్ మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. ఆగస్టు 2024 కు సంబంధించిన దేశ వాణిజ్య సమాచారాన్ని బట్టి రెడీమేడ్ వస్త్రాల పై ప్రతి సంవత్సరం 11 శాతం చొప్పున పెరుగుదల నమోదవుతోంది. ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేయడం ద్వారా 2030 నాటికి ఈ లక్ష్యాన్ని చేరుకోగలదని టెక్స్టైల్ మంత్రిత్వ శాఖ తెలియజేసింది. రానున్న మూడు నుంచి ఐదు సంవత్సరాలలో పీఎం మిత్ర పథకం, PLI పథకం ద్వారా 90 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు రావచ్చని మంత్రిత్వ శాఖ అభిప్రాయపడింది. నేషనల్ టెక్నికల్ టెక్స్టైల్స్ మిషన్ వంటి పథకాల ద్వారా భారతదేశం టెక్స్టైల్ రంగంలో అత్యున్నత స్థానం సాధించగలరని మంత్రిత్వ శాఖ అశాభావం వ్యక్తం చేసింది.

--NSD

## INTERNATIONAL GIRL CHILD DAY

-ప్రపంచ వ్యాప్తంగా ఈ రోజు అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. లింగ సమానత్వం, విద్య, బాలికలు, యువతులకు లభించే అవకాశాల ప్రాముఖ్యతను ఈ సందర్భంగా ప్రముఖంగా ప్రచారం చేస్తారు. సమాజంలో బాలికలు అభివద్ధి చెందేందుకు ఈ రోజు గుర్తు చేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ముగ్గురు కౌమార బాలికల్లో ఒకరు రక్తహీనతతో

బాధపడుతున్నారని 20 నుంచి 24 సంవత్సరాల మధ్య వయస్సున్న ప్రతి ఐదుగురి యువతుల్లో ఒకరికి చిన్నతనంలోనే వివాహం జరుగుతుందని, కౌమార దశలోని 75 శాతం బాలికల్లో హెచ్ఐవీ ఇన్ ఫెక్షన్లు కలుగుతున్నాయని యూనిసెఫ్ నిర్వహించిన ఒక పరిశోధనలో వెల్లడైంది. ఈ నేపథ్యంలో బేటీ బచావో- బేటీ పడావో , ఉడాన్, సుకన్య సమద్ధి యోజన వంటి బాలికల సాధికారత కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది.

--ఎన్.ఎస్.డి

**J&K POLITICAL DEVELOPMENTS**

-జమ్ము కశ్మీర్ లో నేషనల్ కాన్ఫరెన్స్ శాసనసభా పక్షనేతగా ఆ పార్టీ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 42 మంది ఎమ్మెల్యేలతో అతి పెద్ద పార్టీగా నేషనల్ కాన్ఫరెన్స్ అవతరించింది. కూటమి పార్టీలైన కాంగ్రెస్, CPI Mతో శ్రీనగర్ లో శాసనసభాపక్ష సమావేశం నిర్వహించి ప్రభుత్వ ఏర్పాటుపై చర్చించారు. మరో నలుగురు స్వతంత్ర్య అభ్యర్థులు కూడా నేషనల్ కాన్ఫరెన్స్ కు మద్ధతు తెలిపారు. మీడియా ప్రతినిధులను ఉద్దేశించి ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ... కాంగ్రెస్ నుంచి మద్దతు లేఖ అందిన తర్వాత లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను కలసి ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతి కోరతామని తెలిపారు.

--NSD

**GOVERNMENT-TAX DEVOLUTION**

-కేంద్ర ప్రభుత్వం పలు రాష్ట్రాలకు రాష్ట్రాల వాటా కింద సుమారు లక్షా 78 వేల కోట్ల పన్నుల పంపిణీని విడుదల చేసింది. తెలంగాణకు 3 వేల 745 కోట్ల రూపాయలు

విడుదలయ్యాయి.రాబోయే పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రాలు మూలధన వ్యయాన్ని వేగవంతం చేయడానికి, వారి అభివృద్ధి, సంక్షేమ సంబంధిత వ్యయాలకు ఆర్థిక సహాయం చేయడానికి ముందస్తు వాయిదాను విడుదల చేసినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఉత్తర ప్రదేశ్ కు గరిష్టంగా 31 వేల 962 కోట్లు లభించగా, తరువాత బీహార్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు, ఉన్నాయి.

**--NSD**

**EBSB:**

-ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కింద యువ సంగం 5వ దశ నమోదు పోర్టల్‌ను కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ప్రారంభించింది. యువ సంగం దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన యువత మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్. 18 నుంచి 30 ఏళ్ల వయస్సు లోపు యువత, ప్రధానంగా విద్యార్థులు, NSS/NYKS వాలంటీర్లు, ఈనెల 21వ తేది వరకు చేసుకున్న రిజిస్ట్రేషన్‌లను ఆమోదిస్తారు. తెలంగాణ రాష్ట్రాన్ని హిమాచల్ ప్రదేశ్‌తో జత చేశారు.

**--NSD**

## <u>SL- VOTING SCHEDULE</u>

శ్రీలంకలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల కోసం శ్రీలంక ఎన్నికల సంఘం పోస్టల్ ఓటింగ్ కు షెడ్యూల్ ని విడుదల చేసింది. ఈనెల 30వ తారీఖున, వచ్చేనెల 1, 4 తేదీలలో జిల్లా సెక్రటేరియట్ల లోను, ఎలక్షన్ ఆఫీసులలోనూ పోస్టల్ వోటింగ్

జరుగుతుంది. ఈ తేదీలలో తమ పోస్టల్ ఓటు హక్కును వినియోగించుకోలేని వారికి నవంబర్ 7, 8 తేదీలలో ప్రత్యామ్నాయ ఓటింగ్ ను ఏర్పాటు చేస్తామని ఎలక్షన్ కమిషన్ తెలిపింది. ఈనెల 16వ తేదీ లోపు పోస్టల్ ఓటర్ల జాబితాను ఖరారు చేసి, 23వ తేది వరకు ఆ జాబితాలను పోస్టల్ సర్వీస్ లకు పంపిణీ చేస్తారు. తదుపరి అధికారిక పోస్టల్ బ్యాలెట్ పేపర్లు పోస్ట్ ఆఫీస్ లకు పంపిస్తారు. 225 పార్లమెంటు సభ్యులను ఎన్నుకోవడం కోసం శ్రీలంకలో నవంబర్ 14న సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి.

--NSD

**GAURAV** **10.10.2024**

**REV. EVE-PM LAOS**

Prime Minister Narendra Modi has said that India's Act East Policy has given new energy, momentum, and direction to ties with ASEAN countries. He stressed that the 21st century is the century of India and ASEAN countries. Speaking at the India-ASEAN Summit in Vientiane, Lao PDR, the Prime Minister said India and ASEAN countries are peace-loving nations, and they respect each other's national integrity and sovereignty. He said that when many parts of the world are witnessing conflict and tension, the friendship, cooperation, dialogue, and partnership between India and ASEAN are very important.

**(S/B- PM)**

Highlighting the importance of ties between India and ASEAN countries, Prime Minister Modi said that trade with the ASEAN region has almost doubled to over 130 billion dollars in the past ten years. He said, India has direct flight connectivity with seven ASEAN countries, and soon direct flights will start with Brunei. He also pointed out that India has opened new consulates in Timor-Leste, and Singapore was the first country in the ASEAN region

with which India established fintech connectivity.

**(S/B- PM)**

**On this occasion, the Prime Minister announced a 10-point plan to further boost relations between India and ASEAN countries. The next year will be celebrated as the ASEAN-India Year of Tourism, for which India will make available five million US dollars towards joint activities. The ASEAN-India Women Scientists Conclave under the ASEAN-India Science and Technology Development Fund will be organized. The number of scholarships at Nalanda University and the provision of new scholarships for ASEAN students at Agricultural Universities in India will be doubled. Apart from this, the ASEAN-India Trade in Goods Agreement will be reviewed by 2025. A regular mechanism for the ASEAN-India Cyber Policy Dialogue towards strengthening digital and cyber resilience will be initiated.**

Upon arrival in Vientiane, Lao PDR, this afternoon, the Prime Minister was welcomed by the Minister of Home Affairs of Lao PDR, Vilayvong Bouddakham. The Indian diaspora greeted Mr. Modi at the hotel. Later, Prime Minister Modi witnessed a performance of Lao Ramayan-called Phalak Phalam or Phra Lak Phra Ram-by the prestigious Royal Theatre of Luang Prabang. This is the Lao adaptation of the ancient epic Ramayana. The Prime Minister also participated in a blessing ceremony by Buddhist monks from the Central Buddhist Fellowship Organization of Lao PDR. On the first day of his visit, Mr. Modi will also hold bilateral meetings with member countries and participating nations. He is also scheduled to attend the 19th East Asia Summit in Vientiane during his visit. Earlier, in his departure statement, the Prime Minister said India shares close cultural and civilizational ties with the ASEAN region, including Lao PDR, which are enriched by the shared heritage of Buddhism and the

Ramayana.

**<><><>Bhupendra/Dipendra/1853 HRS**

**GOVERNMENT-TAX DEVOLUTION**

The central government released tax devolution of over one lakh 78 thousand crore rupees to State Governments today. According to the Finance Ministry, an advance installment was released in view of the upcoming festive season and to enable states to accelerate capital spending and finance their development and welfare related expenditure. Uttar Pradesh received the largest chunk of tax devolution of 31 thousand 962 crore rupees followed by Bihar and Madhya Pradesh.

**J&K-POLITICAL DEVELOPMENTS**

In the Union Territory of Jammu and Kashmir, the Vice President of the National Conference, Omar Abdullah, has been unanimously elected as the Legislature Party Leader today. After emerging as the single largest party with 42 elected MLAs, the National Conference held its legislature party meeting in Srinagar to discuss government formation with its pre-poll alliance partners, Congress and CPI (M). Four winning independent candidates also joined the National Conference during the meeting.

Addressing the media, Mr. Omar Abdullah said the National Conference is waiting for a formal letter of support from the Congress party, after which he will approach the Lieutenant Governor, Manoj Sinha, and stake a claim to government formation.

Meanwhile, the Chief Electoral Officer of J&K, Pandurang K. Pole, and other officials of the Election Commission met with the Lieutenant Governor today and submitted the list of names of the

members recently elected to the J&K Assembly. These developments formally set in motion the process of government formation in the Union Territory. In a related development, the Election Commission today lifted the Model Code of Conduct (MCC) in Jammu and Kashmir and Haryana following the completion of the election process.

**<><><><>SUNIL KOUL/ SRINAGAR/ MAIL/ 1748 HRS**

**SHUKLA MP-I 11.10.2024**

## INTERNATIONAL GIRL CHILD DAY

The International Day of the Girl Child is being observed across the world today. This day highlights the importance of gender equality, education, and opportunities for young girls. The theme for this year is Girls' Vision for the Future. More from our correspondent:

**V/C - SAKLEN Hindi/English in Netia**

***The International Day of the Girl Child highlights the urgent need to empower girls and secure their human rights. The day acts as a reminder to create an environment where girls can thrive, ensuring they are equipped with the tools to lead and shape their future. According to a research conducted by UNICEF, globally one in five young women aged between 20 to 24 were married as children. The data also reveals that one in three adolescent girls suffer from anaemia across the world. Globally 75 percent of new HIV infections among adolescents occurred in girls. The government has taken various measures to empower girls such as Beti Bachao, Beti Padhao, Udaan and Sukanya Samriddhi Yojana. The Juvenile Justice Act, 2015, ensures the care and protection of children in need. Investing in girls' futures is***

***a direct investment in the collective future of the global society. This day let us reaffirm our commitment to championing the rights of every girl and helping them realize their full potential. Saklen Akhtar, Akashvani News, Delhi.***

**CB/SAKLEN/**0400

**SHUKLA** **MP-I**